675

ప॥ ప్రభు యేసుని వదనములో నా దేవుని రాజ్యములో
పరికించిన శుభదినము గమనించిన యాక్షణము
పరలోకముకై చిరజీవముకై – ప్రార్థించెను నా హృదయం

2. దిశలన్నియు తిరిగితిని నాపాపపు దాహముతో
దౌష్ట్యములో మసలుచును దౌర్జన్యము చేయుచును
ధన పీడనతో మృగ వాంఛలతో దిగజారితి చావునకు

3. యేసు నీరాజ్యములో భువి కేతెంచెడి రోజు
ఈ పాపిని క్షమియించి జ్ఞాపకముతో బ్రోవుమని
ఇల వేడితిని విలపించుచును ఈడేరును నా వినతి ॥ప్రభు॥

4. పరదైనున ఈ దినమే నా ఆనందముతోను
పాల్గొందువు నీవనుచు వాగ్ధానము చేయగనే (2)
పరలోకమె నా తుది వూపిరిగా పయనించితి ప్రభుకడకు
ప్రభు యేసుని వదనములో నా దేవుడు కనిపించె ॥ప్రభు॥

676

ప॥ ప్రభువా! నే నిన్ను నమ్మి నిన్నాశ్రయించినాను
నరులేమి జేయగలరు భయమేమిలేదు నాకు

1. గర్విష్టులైనవారు – నాతో పోరాడుచుండ
ప్రతిమాట కెల్లవారు – పరభావ మెంచుచుండ
ప్రభువా నా ప్రక్కనుండి – నన్ను తప్పించినావు ॥ప్రభు॥

2. నేనెందుపోదుమన్నా – గమనించుచుండువారు
నా వెంట పొంచియుండి – నన్ను కృంగదీయ నెంచ
ప్రభువా! నా ప్రక్కనుండి – నన్ను తప్పించినావు ॥ప్రభు॥

3. పగబూని వారు నన్ను – హతమార్చ జూచియున్న
మరణంబునుండి నన్ను కడువింత రీతిగాను
ప్రభువా! నా ప్రక్క నుండి – నన్ను తప్పించినావు ॥ప్రభు॥

4. జీవంపు వెల్గునైన – నీ సన్నిధానమందు
నే సంచరించునట్లు – నే జారిపోకుండ
ప్రభువా ! నా ప్రక్కనుండి – నన్ను తప్పించినావు ॥ప్రభు॥

5. నన్నాదుకొంటి నీవు – నన్నాదరించినావు
కొన్నావు నీవు నన్ను – మన్నించినావు నీవు
ఎన్నాళ్ళు బ్రతికి యున్న – నిన్నే సేవింతు దేవా!

677

1. ప్రేమామృతధారలు చిందించిన యేసుకు సమమెవరు?
ఆ – ఆ – ఆ ప్రేమయెతానై నిలచి – ప్రేమవాక్కులనే బలికి
ప్రేమతో ప్రాణము బెట్టి – ప్రేమనగరికి చనియె ॥ప్రేమా॥

2. నిశ్చలమైన ప్రేమజీవికి – యిలలో తావేది
ప్రేమ ద్రోహులేగాని – ప్రియమున చేరరు వాని
చేరిన చెలికాడగురా – సమయమిదే పరుగిడరా ॥ప్రేమా॥

3. ఎంత ఘోరపాపాత్ములనైన –ప్రేమించునురారా
పాపభారముతో – రారా – పాదములపై బడరా
పాపుల రక్షకుడేసు – తప్పక నిను రక్షించున్ ॥ప్రేమా॥

4. ఇంత గొప్ప రక్షణను – నిర్లక్ష్యము చేసెదవేల?
రక్షణ దిన మిదియేరా – తక్షణమే కనుగొనరా
ఇదియే దేవుని వరము – ముదమారగ జేకొనుము ॥ప్రేమా॥

678

ప॥ ప్రియయేసు నిర్మించితివి – ప్రియమార నా హృదయం
ముదమార వసించునా – హృదయాంతరంగమున

1. నీ రక్త ప్రభావమున – నా రోత హృదయంబును
పవిత్రపరచుము తండ్రీ – ప్రతిపాపమును కడిగి ॥ప్రియ॥

2. అజాగరూకుడనైతి – నిజాశ్రయమువిడిచి
కరుణారసముతో నాకై – కనిపెట్టితివి తండ్రి ॥ప్రియ॥

3. వికసించె విశ్వాసంబు – వాక్యంబును చదువగనె
చేరితి నీదుదారి – కోరి నడిపించుము ॥ప్రియ॥